Cover Page
DOI: http://ijmer.in.doi./2021/10.12.150.1

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:12(7), December: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December
Publication Date:31st December 2021

బాలల మనోవికాస దర్పణాలు – పోతగాని బాలసాహిత్యం

డా. రాపోలు శ్రీనివాస్,
తెలుగు సహాయాచార్యులు, తారా ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి), సంగారెడ్డి, తెలంగాణా రాష్ట్రం.
సెల్: 9848050694 Email: srinivas.rapolu**42**@gmail.com

వ్యాస సంగ్రహం:

ఈ వ్యాసం ఖమ్మం జిల్లా చారిత్రక, సాహిత్య నేపథ్యాన్ని మరియు ఆధునిక తెలుగు సాహిత్యంలో బాలసాహిత్య ప్రాముఖ్యతను సమగ్రంగా వివరిస్తుంది. బాలల ఊహాశక్తిని, మానసిక వికాసాన్ని, నైతిక విలువలను పెంపొందించడంలో బాలసాహిత్యం, పుస్తక పఠనం ఎంతో కీలకపాత్ర పోషిస్తాయని ఈ వ్యాసం పేర్కొంటుంది. సాంకేతికత మరియు సామాజిక మాధ్యమాల పాత్రతో పాటు, ఉపాధ్యాయులుగా మరియు రచయితగా డా. పోతగాని సత్యనారాయణ అందించిన సాహిత్య కృషిని ఇందులో ప్రత్యేకంగా చర్చించారు. ముఖ్యంగా ఆయన తెచ్చిన 'పూల గోపురం' బాలల కథా సంకలనం మరియు పిల్లల చేత స్వయంగా రాయించి ప్రచురించిన 'కేరింతలు' పుస్తకంలోని వివిధ కథల ద్వారా సమాజానికి అందించిన సందేశాలను ఈ వ్యాసం విశ్లేషిస్తుంది.

కీలక పదాలు - బాలసాహిత్యం- ఖమ్మం జిల్లా సాహిత్యం - డా. పోతగాని సత్యనారాయణ – కేరింతలు (కథా సంకలనం) – మనోవికాసం - నైతిక విలువలు.

ఉపోద్ఘాతం

ఖమ్మం చారిత్రక నేపథ్యం కలిగిన జిల్లా. ఈ జిల్లాను 1953లో పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేశారు. అప్పటి వరకు ఈ ప్రాంతం వరంగల్ జిల్లాలో భాగంగా ఉంది. ఖమ్మం నగరం మధ్యలో ఉన్న స్తంభాద్రి నుంచే మండపాలకు, స్తంభాలకు కావాల్సిన రాళ్లు తరలిస్తూ ఉండేవారు. అందుకే ఖమ్మంకు స్తంభాద్రి అనే ప్రాచీన నామం ఉంది. చరిత్రకారుల కథనం ప్రకారం ఖమ్మం అనే పేరు నగరంలోని నృసింహాద్రి అని పిలవబడే నారసింహాలయం నుంచి వచ్చినట్లు, కాలక్రమంలో స్తంభ శిఖరిగా, ఆ పై స్తంభాద్రిగా మారినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఉర్దూ భాషలో కంబ అంటే రాతిస్తంభం అని అందుకే ఖమ్మం అనే పేరు నగరంలోని రాతి శిఖరం నుంచి వచ్చినట్లు మరో వాదన ఉంది. చివరి నైజాం నవాబు పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన సాయుధ రైతాంగ పోరాటానికి కాకలు దీరిన నాయకులు, యోధులను అందించిన ప్రాంతంగా ఖమ్మం చరిత్రలో నిలిచిపోయింది. 1931లో ఖమ్మంలో మొదటి స్వాతంత్ర్య ఉద్యమం జరిగింది. 1945లో ఖమ్మంలో 12వ రాష్ట్ర ఆంధ్ర మహాసభ సమావేశం నిర్వహించారు. 1946 ఆగస్టు 5న మహాత్మాగాంధీ ఖమ్మం సందర్శించారు.

Cover Page
DOI: http://ijmer.in.doi./2021/10.12.150.1
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:12(7), December: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December
Publication Date:31st December 2021

ఖమ్మం జిల్లా కవులు, రచయితలు, సాహిత్యం

తెలుగు సాహితీ మందిరానికి గుమ్మం ఖమ్మం జిల్లా. ఈ జిల్లా కవులు ప్రయోగవాదులు. కవిత్వం, నాటకం, నవల, కథ, గేయం, వచన కవిత్వం, వ్యాసం, తెలుగు గజళ్ళు, బాలల కవిత్వం భిన్న ప్రక్రియలలో సాహితీ సృజన చేశారు. వీరిలో హరిభట్టు, తెలుగు సినిమా గేయరచయిత, నాటకరంగ పితామహుడు చందాల కేశవదాసు, ఆధునిక వచనకవి కవిరాజమూర్తి, అభ్యుదయ గేయకవి కౌముది, రావెళ్ళ వెంకటరామారావు, హీరాలాల్ మోరియా, డా. గోపీనాథ్, పారుపల్లి శ్రీధర్, సమ్మెట ఉమాదేవి, ఆనందాచారి, ముప్పా శ్రీనివాసరావు, రవిమారుత్, వంశీకృష్ణ, యాకూబ్, అప్సర్, ప్రసేన్, సీతారాం, హనీఫ్, విద్యాసాగర్, జీవన్, తిర్మల్, పోటు రంగారావు, జయరాజు, దేవేంద్ర, తాటికొండ నర్సింహారావు, శిరంశెట్టి కాంతారావు, జాతశ్రీ, పులికొండ సుబ్బాచారి, ముదిగొండ శ్రీరామశాస్త్రి మొదలగు సాహితీకారులకు నిలయం ఖమ్మం జిల్లా.

బాల సాహిత్యం

బాలల కోసం వ్రాయబడిన, ప్రచురితమైన సాహిత్యాన్ని బాల సాహిత్యంగా నిర్వచించవచ్చు. ఆధునిక తెలుగు బాల సాహిత్యానికి మూలం కాశీ మజిలీ కథలు, పంచతంత్ర కథలు. గేయాలు, కథలు, వ్యాసాలు, నాటికలు మొదలైన ప్రక్రియలలో బాలసాహిత్యం వెలువడింది. దాదాపు అన్ని పత్రికలలు బాలలకోసం ప్రత్యేకమైన శీర్షికలను నడుపుతున్నాయి. బాల, బాలమిత్ర, చందమామ, జాబిల్లి, బుజ్జాయి, బాలభారతి మొదలైన పత్రికలు ప్రత్యేకంగా పిల్లలకోసం వెలువడ్డాయి.

బాల్యంలో సృజనను పెంచే దివ్యౌషధం బాలసాహిత్యం. అమ్మమ్మ, బామ్మ, తాతయ్యలు లేని చిన్న కుటుంబాల్లో చిన్నారుల చింత తీర్చేది బాలసాహిత్యమే. చిన్ననాడు చందమామ, బాలమిత్ర సాహిత్య పఠనంతో పెద్దయ్యాక సృజనాత్మక రచన చేస్తున్న వారెందరో. పిల్లల పట్ల ప్రేమతో రాసినవే నాడూ నేడూ మేలైన కథలు. భాషపై మమకారం పెంచేది బాలసాహిత్యమే. బాలసాహిత్యంలో కథనం ఎంత ముఖ్యమో చిత్రానికీ అంతే ప్రాధాన్యత ఉంటుంది. పిల్లల్ని ఆకట్టుకునేది కంటికింపైన బొమ్మలే! ఈ విషయంలో ప్రపంచ బాలసాహిత్యంపై సోవియట్ ప్రచురణలు చేసిన కృషి అద్వితీయం. ఇప్పుడు రాస్తున్న అనేకమంది కవులు, రచయితలపై సోవియట్ సాహిత్య ప్రభావం చాలా ఉంది.

మనం ఎలాంటి విత్తనాలు నాటితే అలాంటి చెట్లే వస్తాయి. బాల్యం నుండే మంచి సాహిత్యం అందిస్తే అలాంటి మంచి వ్యక్తిత్వం గల బాలలు తయారవుతారు. చందమామ అలాంటి సాహితీ సేద్యం చేసింది. దానివల్ల మన భాష, సంస్కృతి, సంప్రదాయాలు, విలువలు బతికాయి. ఇప్పుడు చందమామ లేదు. బాలసాహితీ వేత్తలే ఆ బాధ్యత తీసుకోవాలి. బాల సాహిత్యంలో సరళశైలిలో రచనలు వస్తాయి. తల్లిభాష తలెత్తుకుని తిరుగుతుంది. ఆధునిక విజ్ఞాన విషయాలనూ అతి సరళంగా, ఆసక్తికరంగా బాలసాహిత్యం అందిస్తుంది. బాల సాహిత్యకారులు నిబద్ధతతో, పిల్లల పట్ల, వారి భవిష్యత్తు పట్ల ప్రేమ రచనలు చేస్తారు. అలాంటి రచయితలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారు.

తెలుగు బాలసాహిత్యం తొలి నుంచి నీతులు ప్రధానంగా నడిచింది. కుమార శతకం, కుమారీ శతకం, నీతి కథా మంజరి వంటివి ప్రధానంగా చాలాకాలం బాల పఠనీయ సాహిత్యంగా ఉన్నాయి. వినోద ప్రధానంగా పరమానందయ్య శిష్యులు, తెనాలి రామకృష్ణ కథలు లభిస్తున్నాయి. మాట్లాడే పక్షులు, జంతువులు, నది, ఆకాశం, కొండ అన్నీ బాలలకు నచ్చేవే. వాటిని అందంగా, అద్భుతంగా, సాహసాలతో రచయితలు తీర్చిదిద్దుతారు. పర్యావరణం, ప్రకృతి సంరక్షణ వంటివి బాలసాహిత్యం

Cover Page
DOI: http://ijmer.in.doi./2021/10.12.150.1

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:12(7), December: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December
Publication Date:31st December 2021

వెలువరించవలసిన అవసరం నేడు ఉంది.

బాలసాహిత్య పఠనం పిల్లల్లో ఊహాశక్తిని పెంచుతుంది. అది వారి విద్యాభ్యాసానికి ఉద్దీపనంగా ఉపయోగపడుతుంది. విద్యార్థి సొంత ఆలోచనలతో ముందుకు వెళ్లడానికి దారిని సుగమం చేస్తుంది. మన మాతృభాషను రక్షించుకోవడానికి బాల సాహిత్యం ఎంతో సాయపడుతుంది. పిల్లలు తెలివైనవారిగా ఎదగాలంటే మంచి కాల్పనిక కథలు చదివి, వినిపించాలి. భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి గ్రహీత ఐన్‌స్టీన్ చెప్పినట్లు.. అమృత భాండాగారాలైన పుస్తకాలను పిల్లలకు పరిచయం చెయ్యాలి. శరీర ఆరోగ్యం కోసం వ్యాయామం అవసరమైనట్టే మానసిక వికాసానికి పుస్తక పఠనం అవసరాన్ని గుర్తించాలి. కథలు, పాటలు, పద్యాలు, పొడుపు కథలు, సామెతలు ద్వారా పిల్లల్లో బాలసాహిత్యం పట్ల అనురక్తిని కలిగించాలి. పుస్తక పఠనం అందించే ప్రయోజనంతో భాషలోని మధురిమలు తెలుస్తాయి. ఇంకా పిల్లల్లో మానసిక వికాసం కలగడంతోపాటు నైతిక విలువల పట్ల ఆదరణ పెరుగుతుంది.

లయతో కూడిన గేయం-పిల్లలకు కోయిల పాటలా తీయగా ఉంటుంది. ఊయల తూగులా హాయిగా ఉంటుంది. 'జో అచ్యుతానంద - జోజో ముకుందా, చందమామ రావే- జాబిల్లి రావే' పాటలతోనే పిల్లల ఎదుగుదల మొదలవుతుంది. బాలల కథలను తీసుకుంటే పిల్లలు చదవడం మొదలుపెట్టి ఒక వాక్యం చదవగానే మరో వాక్యానికి మనసును లాక్కుపోగలిగేలా ఉండాలి. పిల్లల ఊహా ప్రపంచానికి ఎల్లలను చెరిపేస్తూ అలౌకిక పాత్రలతో, అద్భుత సన్నివేశాలతో, అవలీల సరళ పదాలతో ఆకట్టుకునే సంఘటనలతో కథ సాంతం ఉత్సాహంగా చదివించగలగాలి. కథ ముందు పిల్లలకు వినోదం కలిగించాలి. తర్వాత విజ్ఞానం అందిస్తూ వారిని వికాసం వైపు నడిపించాలి. ఆరేళ్ళు పైబడిన పిల్లల్లో గ్రహణశక్తి అపారంగా ఉంటుంది. లేత ప్రాయంలోనే వారి మనో క్షేత్రలో బాల సాహిత్యం ద్వారా నిజాయితీ, సత్యం, ధర్మం, శాంతి, సహనం, మానవత వంటి మౌలిక గుణాలను విత్తనాలుగా నాటాలి. పిల్లలు పెరిగే కొద్దీ ఆ మౌలిక గుణాలు సంస్కార రూపంలో వికసిస్తాయి. అలాంటి బాల సాహిత్యం ఎల్లప్పుడూ పిల్లలకు అందుబాటులో ఉంచవలసిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మీద ఉంది.

బాలసాహిత్య విస్తృతికి, వికాసానికి సామాజిక మాధ్యమాలు ఎంతో దోహదపడు తున్నాయి. అందులో వాట్సప్, ఫేస్‌బుక్, ఇ-బుక్స్, యూట్యూబ్ ప్రముఖపాత్ర పోషిస్తున్నాయి. సామాజిక మాధ్యమాల్లో బాలల వ్యక్తిత్వ వికాసాన్ని, విజ్ఞానాన్ని అందించే అనేక కథలు, గేయాలు, పాటలను స్వయంగా రచయితలే ప్రచురించుకుంటున్నారు. బాలసాహిత్యం కోసం గతంలోలా కష్టపడాల్సిన అవసరం లేదు. కొన్ని బాల పత్రికలు ఆన్‌లైన్‌లో లింక్ ఓపెన్ చేసి, చదువుకునే అవకాశాన్ని కల్పించాయి. ఇలా బాలలకు అనేక రూపాల్లో సామాజిక మాధ్యమం ద్వారా బాల సాహిత్యం లభిస్తుంది.

డా. పోతగాని సత్యనారాయణ బాలసాహిత్యం

తరగతి గదిలో పాఠ్యాంశాల బోధనతోపాటు పిల్లల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే ఆదర్శ ఉపాధ్యాయుడు డా. పోతగాని సత్యనారాయణ. వీరు ఖమ్మం జిల్లా, ఎర్రుపాలెం మండలం, భీమవరం గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. వృత్తిరీత్యా హిందీ ఉపాధ్యాయుడైనప్పటికిని ప్రవృత్తి రీత్యా కవి, రచయిత, విమర్శకుడు, పరిశోధకుడు. తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియలపై సాధికారత గల కవి. వీరు "తెలుగు గజళ్ళు - ఒక అధ్యయనం" అనే అంశంపై కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ నుండి పిహెచ్.డి. పూర్తిచేసి డాక్టరేట్ పట్టా పొందారు. పిల్లలలో నిగూఢంగా ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారి మనోవికాసానికి తోడ్పడడానికి బాల సాహిత్యాన్ని అందించారు. 'పూల గోపురం' అనే బాలల కథా సంకలనం తీసుకొచ్చారు. ప్రతి సంవత్సరం పిల్లల చేత కథలు, కవితలు

Cover Page
DOI: http://ijmer.in.doi./2021/10.12.150.1

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:12(7), December: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December
Publication Date:31st December 2021

రాయించి పుస్తకం వేయించాలనే బృహసంకల్పం గలవారు. ఇందులో భాగంగానే పిల్లల చేత కథలు రాయించి "కేరింతలు" అనే పేరుతో పుస్తకంగా అచ్చు వేయించారు. బాలల కోసం బాలలు చేసినవే ఈ కేరింతలు. ఇవి కేవలం బాలలకి ఉపకరించే కథలు మాత్రమే కావు, పెద్దలు కూడా చదివి తమ నడతను సరి చేసుకోదగిన ఉత్తమ కథలు. ఈ సంకలనంలో గల 24 కథలు అన్ని సమకాలీన సమాజంలోని లోటుపాట్లను వ్యాఖ్యానించేవే.

చిన్నారి రేష్మ రాసిన 'తక్కెడ తెలివి' అనే కథ మోసాన్ని మోసంతోనే జయించాలని, ముల్లును ముల్లుతోనే తీయాలని చెబుతుంది. గ్రామంలోని అమాయకులైన సామాన్య ప్రజలను మోసం చేసే వ్యాపారులను ఎలా ఎదుర్కోవాలో ఈ కథ చెబుతుంది. తన గ్రామంలో జరిగిన సన్నివేశాన్ని కథగా మలిచింది రేష్మ. పెంపుడు జంతువులపై దయ చూపినప్పుడు అవి విశ్వాసంతో మనకు తప్పక మేలు చేస్తాయని చిన్న అంశాన్ని 'రైతు సాయం' అన్న కథలో శ్రీరామ్ చెబుతాడు. 'చేసింది పోదు, చేయంది రాదు' అన్నట్లు మన పరిసరాలలో ఉండే జీవుల పట్ల దయ, సానుభూతితో వ్యవహరించాలని ఈ చిన్ని కథలో వివరించాడు శ్రీరామ్. 'తిండిబోతు వ్యాపారం' అనే హాస్యకతలో చిన్నారి కావ్య, తిండి మీదనే దృష్టి పెట్టేవారు జీవితంలో పైకి ఎదగలేరని చక్కగా వివరించింది. ఆడపిల్లల పట్ల వివక్ష చూపే వారికి 'ఆడది అబలం కాదు, సబల' అని నిరూపించిన కథ 'ఆరని దీపం'. అమ్మాయి పుట్టిందని వదిలేసి పోయిన కన్న తండ్రి కళ్ళు తెరిపించిన కథ. జీవితం పట్ల కసి, పట్టుదలతో కలెక్టరై అమ్మాయిలు కూడా అన్ని సాధించగలరని నిరూపించిన కథ ఇది. 'ఓరిస్తే ఓరుగల్లు పట్టణమవుతుంది' అన్నట్లు చేసే పని పట్ల నిబద్ధత ఓరిమి ఉండాలని చెప్పే కథ 'ఓరిమి ఫలితం'. మనిషిలో సహనం, ఓరిమి ఉంటే వారు చేసే పనిలో విజేతలు అవుతారని చెప్పిన కథ ఇది. మనిషికి అసలైన తృప్తినిచ్చేది, ఉన్నతమైన స్థానంలో నిలబెట్టేది, ఔన్నత్యాన్ని ఇచ్చేది, నిజాయితీ మాత్రమే కానీ డబ్బు కాదని చెప్పిన కథ చిరంజీవి నాగరూపాదేవి రాసిన 'నిజమైన ఆస్తిపరుడు' అనే కథ. శ్రమకు తగిన ఫలితం ఇవ్వకుండా అవమానించినా కూడా తన నిజాయితీని నిరూపించుకున్న నిజమైన ఆస్తిపరుని కథను అందంగా రచించింది చిన్నారి. ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నప్పుడు మానవత్వం వికసిస్తుందని, డబ్బు శాశ్వతం కాదని, పాశ్చాతాపాన్ని మించిన శిక్ష మరొకటి లేదని, 'అపకారికి అనుపకారము నెపమెన్నక చేయువాడే నేర్పరి సుమతీ' అన్నట్లు మంచి సందేశాన్ని ఇచ్చిన కథ చిరంజీవి వినీత రాసిన 'ఉత్తమ జీవనం' అనే కథ.

ఆధార గ్రంథాలు:

1. పూల గోపురం (బాలల కథా సంకలనం), డా. పోతగాని సత్యనారాయణ, తెలంగాణ సాహిత్య పబ్లికేషన్స్, హైదరాబాద్, 2021.
2. కేరింతలు (బాలల కథలు), డా. పోతగాని సత్యనారాయణ (సంపాదకులు), బాలసాహితీ ప్రచురణలు, ఖమ్మం, 2023.
3. తెలుగు గజళ్ళు - ఒక అధ్యయనం, డా. పోతగాని సత్యనారాయణ, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రచురణ, వరంగల్, 2018.
4. పంచతంత్ర కథలు / కాశీమజిలీ కథలు (బాలల పఠనీయ గ్రంథాలు), సంప్రదాయ సేకరణ / పురాణ గ్రంథాలు, విశాలాంధ్ర బుక్ హౌస్, విజయవాడ, 2015.